ఓపెన్ స్కూల్ పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

- అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్

నారాయణపేట టౌన్, ఏప్రిల్ 6 : ఈనెల 25 నుంచి ప్రారంభం కానున్న తెలంగాణ ఓపెన్ స్కూల్, ఇంటర్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ సూచించారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలో లైన్ డిపార్ట్‌మెంట్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఎస్ఎస్‌సీ పరీక్షలకు మూడు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, 750 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని తెలిపారు. అదేవిధంగా ఇంటర్ పరీక్షలకు నాలుగు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని, 1,178 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో డీఈవో అబ్దుల్ ఘని, డీటీవో యాదగిరి, విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 6: మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు త్రిశూల్‌నగర్‌లో కోనేటి జంగమ్మ, కోనేటి నారాయణ జ్ఞాపకార్థం మున్సిపల్ కౌన్సిలర్ కోనేటి పుష్పలత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం జడ్చర్ల మాజీఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల దాహం తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. ఏర్పాటు చేసిన కౌన్సిలర్ కోనేటి పుష్పలత, నర్సింహులును అభినందించారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, సింగిల్‌విండో డైరెక్టర్ మంగమ్మ, బీఆర్ఎస్ నాయకులు పరమటయ్య, మురళి, సత్యం, శ్రీను, శ్రీకాంత్, కాలనీవాసులు పాల్గొన్నారు.

యువత క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

గండీడ్, ఏప్రిల్ 6: యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచేకోవాలని జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని శనివారం మండలంలోని కొంరెడ్డిపల్లిలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ మండలాల నుంచి వచ్చి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచు ప్రభాకర్‌రెడ్డి, నాయకులు రాములు, వెంకటయ్య, భీమయ్య, టోర్నమెంట్ నిర్వాహకులు అంజి, ఆంజనేయులు, రాములు, విజయ్, రాము, రవీందర్, రాజు, వెంకట్‌రాములు, కృష్ణయ్య, వివిధ గ్రామాల క్రీడాకారులు, గ్రామ యువకులు పాల్గొన్నారు.

నర్సరీల్లో మొక్కలను ఎండనివ్వొద్దు

మహ్మదాబాద్, ఏప్రిల్ 6: నర్సరీల్లో మొక్కలు ఎండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఉమ్మడి మండల ఎంపీడీవో దేవన్న తెలిపారు. శనివారం మండల కేంద్రంలో నర్సరీలో మొక్కలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వరకు మొక్కలను నర్సరీల్లో సంరక్షించాలని అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలను పెంచాలన్నారు. వేసవిలో మొక్కలు ఎండకుండా ప్రతి రోజు నీళ్లు పట్టాలని సూచించారు. అనంతరం ఉపాధి పనులను పరిశీలించారు. ఉపాధికూలీలకు పనులు జరిగేచోట సరైన వసతులు కల్పిస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్‌రెడ్డి, ఏపీవో హరిశ్చంద్రుడు, టీఏ ఆంజనేయులు, ఫీల్డ్‌అసిస్టెంట్లు ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

ఇలా వచ్చి అలా వెళ్లారు..

- మొక్కుబడిగా మండల సర్వసభ్య సమావేశం
- సగం మంది సమావేశానికి డుమ్మా

సమావేశంలో సెల్‌ఫోన్లలో కాలక్షేపం చేస్తున్న అధికారులు

నవాబ్‌పేట, ఏప్రిల్ 6: ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా కొనసాగాల్సిన మండల సర్వసభ్య సమావేశం మొక్కుబడిగా సాగించి, ముగించేశారు. సమావేశానికి వచ్చామా.. వెళ్లామా అనే విధంగా వచ్చి ఎజెండా చదవడం ముగించుకొని వెళ్లిపోవడం షరా మామూలైంది. నవాబ్‌పేట మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ అనంతయ్య అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం నామమాత్రంగానే కొనసాగింది. ఏదో ఒకటి రెండుశాఖల పనితీరుపై చర్చించి చేతులు దులుపుకున్నారు. సమావేశానికి వచ్చిన కొందరు అధికారులు, ప్రజాప్రతినిధులు ఇదేం సమావేశం అంటూ చర్చించుకుంటున్నారు. తాగునీరు, వ్యవసాయం, వైద్యంతోపాటు మరో రెండు, మూడు శాఖల పనితీరుపై చర్చించి ముగించేశారు. సభకు కోరం కోసం ఎంపీటీసీలను సమావేశానికి పిలిపించుకున్నా.. చాలామంది ఎంపీటీసీలు సంతకాలు పెట్టి సభలో హాజరు కాకుండానే వెళ్లి పోయారు. సర్పంచుల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లోని సమస్యలపై స్పందించాల్సిన గ్రామాల ప్రత్యేకాధికారులు కొందరు సెల్‌ఫోన్లలో చాటింగ్ చేస్తూ కాలక్షేపం చేయడం కన్పించింది. కొన్ని గ్రామాల ప్రజాప్రతినిధులకు బదులుగా వారి కుటుంబ సభ్యులు వచ్చి సమావేశంలో కూర్చున్నారు. ప్రజాప్రతినిధులు, పలువురు అధికారులు సైతం సమావేశానికి డుమ్మాకొట్టారు.

కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి పద్మ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీ భద్రునాయక్, కోఆప్షన్ సభ్యులు తాహెర్, వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED
★Wanted Agents, Associates
Franchise throughout Telangana for Abroad Medical College Admission. 8881116865 / 8881115253.
NT-311882-All

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311821-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794

ప్రజా సమస్యలను విస్మరించిన ప్రభుత్వం

- మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్, ఏప్రిల్ 6 : రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను విస్మరించి పాలనను కొనసాగిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలు ఇస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. రైతులకు క్వింటాకు రూ.500ల బోనస్, పెట్టుబడి సాయంగా ఎకరాకు రూ.15వేలు, రూ.2లక్షల రుణమాఫీ ఇస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చి దాదాపు 5నెలలు కావస్తున్నా హామీల ఊసేలేదని దుయ్యబట్టారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కరీంనగర్ పర్యటనకు వస్తున్న సందర్భంగా పంట పొలాలకు సాగునీటిని వదలడం దారుణమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్, సింగిల్‌విండో చైర్మన్ అశోక్‌రెడ్డి, కౌన్సిలర్ బాలకోటీ, మాజీ సర్పంచులు సత్తూర్ నారాయణగౌడ్, నర్సింహాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కుర్మయ్య, ప్రతాప్, సత్యం, మల్లయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న భూత్పూర్ మండలం అన్నాసాగర్ గ్రామానికి చెందిన బోయ మల్కన్న, మూసాపేట మండలం కొమిరెడ్డిపల్లికి చెందిన వెంకటేశ్వరమ్మలను పరామర్శించారు. అనంతరం వైద్యులతో మాట్లాడు తూ మెరుగైన వైద్యం అందించాలని విజ్ఞప్తి చేశారు.

కూలీలకు వసతులు కల్పించాలి

- నారాయణపేట కలెక్టర్ శ్రీహర్ష

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

ఊట్కూర్, ఏప్రిల్ 6 : ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశంలో కనీస వసతులు కల్పించాలని కలెక్టర్ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. శనివారం ఊట్కూర్ పెద్దచెరువు పూడికతీత పనులను శనివారం కలెక్టర్ పర్యవేక్షించారు. కూలీలకు రోజువారీ కనీస వేతనం దక్కేలా చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ సిబ్బందిని ఆదేశించారు. పనులను ప్రణాళిక ప్రకారం కల్పించాల్సిన బాధ్యత అధికారులు, సిబ్బందిపై ఉందన్నారు. పనికి వచ్చే కూలీల పేర్లను మస్టర్లలో తప్పకుండా నమోదు చేయాలన్నారు. రోజుకు ఎంత కూలి పడుతుందని, వారం కిందట ఎంతపని చేశారు.. ఎంత కూలి పడిందనే విషయాన్ని కూలీలను అడిగి తెలుసుకున్నారు.

అవగాహన కల్పించాలి

రైతులు పండించిన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు మండలాల వారీగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. తిప్రాస్‌పల్లి శివారులో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. రైతులు నాణ్యతా ప్రమాణాలు పాటించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెచ్చే విధంగా అవగాహన కల్పించాలని పీఏసీసీఎస్ కార్యదర్శి హుసేన్, సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఆయన మండల శివారులోని గాయత్రి, వెంకటేశ్వర రైస్ మిల్ కేంద్రాలను తనిఖీ చేసి, బియ్యం స్టాక్‌ను పరిశీలించారు. నిబంధన ల మేరకు ఎఫ్‌సీఐకు బియ్యం సరఫరా చేపట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ధనుంజయగౌడ్, ఉపాధి సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి రైతు వినియోగదారుడే

- డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిలర్ దత్తాత్రేయ

మాట్లాడుతున్న అడ్వకేట్ దత్తాత్రేయ

మక్తల్ టౌన్, ఏప్రిల్ 6: వ్యవసాయాన్ని నమ్ముకొని జీవనం సాగిస్తున్న ప్రతి రైతు వినియోగదారుడే అని డిప్యూటీ చీఫ్ డిఫెన్స్ కౌన్సిలర్ దత్తాత్రేయ అన్నారు. రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నారాయణపేట జిల్లా వారి ఆధ్వర్యంలో శనివారం మక్తల్ మండలం రుద్రసముద్రం, దండు గ్రామాల్లో రైతు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు వినియోగదారుడేనని, తాను ఖరీదు చేస్తున్న విత్తనాలు, క్రిమిసంహారక మందుల రసీదులు తప్పకుండా తీసుకోవాలన్నారు. కొనుగోలు చేసిన విత్తనాలు, క్రిమిసంహారక మందులు సరిగా పనిచేయకపోతే వ్యవసాయ అధికారికి ఫిర్యాదు చేస్తే విచారణ చేసి రైతులకు న్యాయం చేస్తారన్నారు. న్యాయ సహాయం పొందాలనుకునేవారు 15100 టోల్‌ఫ్రీ నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మిథున్ చక్రవర్తి, న్యాయవాది సురేందర్ ఉన్నారు.

ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి

- వీసీ లక్ష్మీకాంత్‌రాథోడ్

సావనీర్‌నుఆ విష్కరిస్తున్నల క్ష్మీకాంత్‌రాథోడ్

పాలమూరు, ఏప్రిల్ 6: దశాబ్ద కాలంలో భారత ఆర్థిక వ్యవస్థలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని, అత్యంత వేగంగా పుంజుకుంటున్నదని పాలమూరు యూనివర్సిటీ ఉపకులపతి లక్ష్మీకాంత్‌రాథోడ్ అన్నారు. ఇక్కడి లైబ్రరీ ఆడిటోరియంలో ఎకనామిక్స్ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఎమర్జింగ్ ఇండియన్ ఎకానమీ గ్రోత్ అండ్ ప్రాస్పెక్ట్స్ అనే అంశంపై ఒక రోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థ పరిపుష్టి చెందాలంటే స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నా రు. విదేశీ వస్తువుల వాడకం తగ్గించాలని, ఇతర దేశాలకు మన ఉత్పత్తులను ఎగుమతి చేస్తేనే ఆర్థిక వ్యవస్థ బలపడుతుందన్నారు. అ నంతరం ప్రధాన వక్త ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎకనామిక్స్ డైరెక్టర్ ప్రొ.టీఎల్ఎన్ స్వామి మాట్లాడుతూ ప్రపంచ వాతావరణం విషయంలో గణనీయమైన సవాళ్లు ఉన్నప్పటికీ భారతదేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందని, ప్రపంచ బ్యాంక్ 2023-24ఆర్థిక సంవత్సరానికి జీడీపీ 6.6శాతం నుంచి 6.3కి సవరించిందన్నారు. మేఇన్ ఇండియా, డిజిటల్ ఇండి యా మొదలగు పాలసీల ద్వారా ఆ ర్థిక వ్యవస్థ స్థిరంగా పేపర్ పర్సెంటేషన్స్ వచ్చాయన్నారు. అనంతరం సావనీర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి, పరీక్షల నియంత్రణ అధికారి డా.రాజ్‌కుమార్, కోకన్వీనర్, డా.వెంకటరాఘవేంద్ర, ఆర్గనైజింగ్ సెక్రెటరీస్ డా.శివలింగం, రాజ్‌నాయక్, పేస్‌మెంట్ ఆఫీసర్ డా.అర్జున్‌కుమార్, డా.ప్రభాకర్‌రెడ్డి, డా.శ్రీధర్‌రెడ్డి, డా.పుష్పలత, అధ్యాపకులు డా.రవికుమార్, గాలెన్న, డా.తలాస్, వెంకటేశ్, డా.రవికాంత్, రంగన్న, సురేశ్, రిసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

నిర్లక్ష్య వైఖరిని వీడాలి

నారాయణపేట, ఏప్రిల్ 6: ఉపాధి హామీ కూలీలపై ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాల ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకట్రాములు అన్నారు. శనివారం పట్టణంలోని మున్సిపల్ పార్కు వద్ద ఉపాధి కూలీల ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. తమ సంఘం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా 100కు పైగా గ్రామాలలో ఉపాధిహామీ పని ప్రదేశాలను సందర్శించామన్నారు. ఎక్కడా కూడా కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలన్నారు. అనంతరం కలెక్టర్ శ్రీహర్షకు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాలప్ప, కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రాం, తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 6: మండల పరిధిలోని గంగాపూర్ గ్రామానికి చెందిన జి. జంగయ్య (53) చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసుల కథనం మేరకు గ్రామానికి చెందిన జంగయ్య శనివారం గంగాపూర్ శివారులోని బావిగడ్డ వద్దనున్న వేపచెట్టుకు ఉరేసుకున్నాడు. స్థానికులు గుర్తించి కుటుంబసభ్యులకు సమాచారమిచ్చారు. వారి ఫిర్యాదు మేరకు జడ్చర్ల పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జడ్చర్ల మార్చురీకి తరలించారు. మేస్త్రీ పనిచేస్తున్న తన భర్త, ఆర్థిక ఇబ్బందులతో ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారని భార్య అరుణమ్మ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. కేసులు నమోదు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

వేర్వేరు చోట్ల ముగ్గురి అదృశ్యం

జడ్చర్లటౌన్, ఏప్రిల్ 6 : జడ్చర్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు అదృశ్యమైనట్లు ఫిర్యాదు అందగా కేసు నమోదు చేశామని జడ్చర్ల పోలీసులు తెలిపారు. మండలంలోని కిష్టారానికి చెందిన యువతి ఎం.నందిని (18) శనివారం ఉదయం ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించకపోవటంతో యువతి తల్లి చెన్నమ్మ జడ్చర్ల పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదేవిధంగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని పాతబజార్‌లో నివాసముంటున్న బాలరాజు భార్యతో గొడవపడి ఈనెల 2న ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. అతని కోసం గాలించినా ఆచూకీ లభించకపోవటంతో అతని కుటుంబసభ్యులు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే జడ్చర్లలోని శ్రీనివాస్‌నగర్‌కాలనీలో బంధువుల ఇంటికొచ్చిన ఓ యువతి అదృశ్యమైన ఘటన శనివారం వెలుగుచూసిం ది. పోలీసుల కథనం ప్రకారం.. ఖిల్లాఘన్‌పూర్ మండలం వెంకట్రామ్‌పల్లికి చెందిన యువతి కావ్య(18) ఈనెల 2న స్వగ్రామం నుంచి జడ్చర్లలోని శ్రీనివాస్‌నగర్ కాలనీలో నివాసముంటున్న బంధువుల ఇంటికి వచ్చింది. ఈనెల 5న సదరు యువతి ఎవరికీ చెప్పకుండా ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదు. ఆమె కోసం గాలించినా ఆచూకీ లభించలేదు.

సదరు యువతి ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో అనుమానం వచ్చి యువతి తల్లి మంజుల, శనివారం జడ్చర్ల పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం వహించరాదు

- మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్

పత్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 6: పోలింగ్ విధుల్లో సిబ్బంది ఎట్టిపరిస్థితుల్లో నిర్లక్ష్యం వహించారాదని మహబూబ్‌నగర్ కలెక్టర్ రవినాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఎన్నికల సిబ్బంది శిక్షణలో మాట్లాడారు. శిక్షణకు గైర్హాజరైన సిబ్బంది ఈనెల 7, 8 తేదీల్లో హాజరుకావచ్చని తెలిపారు. జిల్లాలోని మూడు నియోజకవర్గాల్లో శిక్షణ నిర్వహిస్తామన్నారు. మహబూబ్‌నగర్ ఎంవీఎస్, జడ్చర్ల బీఆర్ఆర్ డిగ్రీ కళాశాల, దేవరకద్ర ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శిక్షణ ఉంటుందని తెలిపారు.

ఎన్జీవోస్ జనరల్‌బాడీ సమావేశం

మహబూబ్‌నగర్ అర్బన్, ఏప్రిల్ 6: జిల్లా కేంద్రంలో పద్మావతికాలనీ ఎన్జీవోస్ కోఆపరేటింగ్ హౌస్ బిల్డింగ్స్ సొసైటీ లిమిటెడ్ మహబూబ్‌నగర్ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి సంబంధించిన సమావేశాన్ని ఆదివారం పట్టణంలోని పద్మావతి కాలనీ ఆంజనేయస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్నట్లు సొసైటీ అధ్యక్షుడు పి.లక్ష్మీనర్సింహులు శనివారం ప్రకటనలో తెలిపారు. సమావేశంలో సొసైటీ పనితీరు, పద్మావతి, శ్రీనివాసకాలనీ ఎన్‌క్యాష్‌మెంట్ భూమి ధరపై, ఏడాది కాలంలో చెల్లింపులు, రశీదు, డీఫాల్టర్ వంటి అంశాలపై కార్యాచరణ చేపడతామని ఆయన పేర్కొన్నారు.

'విజయం సాధించాలంటే కష్టపడి చదవాలి'

మెటీరియల్‌ను విడుదల చేస్తున్న ప్రిన్సిపాల్

పాలమూరు, ఏప్రిల్ 6: మహబూబ్‌నగర్ స్థానిక ఎన్టీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో శనివారం పోటీ పరీక్షల విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు బ్యాంకింగ్ ఆర్ఆర్‌బీ, ఎన్‌టీపీసీ టీఎస్‌యూ గ్రూప్స్ మొదలగు పరీక్షలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐఏసీఈకి చెందిన మహతి ఏరోనాటికల్ ఇంజనీర్ నాగేశ్వర్‌రెడ్డి స్టూడెంట్ రిలేషన్ షిప్ మేనేజర్ రిసోర్స్ పర్సన్‌గా హాజరయ్యారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డా.విజయ్‌కుమార్ మాట్లాడుతూ నేటి పోటీరంగంలో విజయం సాధించాలంటే శ్రమించే గుణం ఉండాలన్నారు. అనంతరం రీసోర్స్‌పర్సన్ మాట్లాడుతూ అడ్రస్ మన పేరు అవ్వాలని, ఉన్నత స్థానాలను అధిరోహిస్తూ మన ఉనికి సమాజంలో గొప్ప గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. అదే విధంగా పోటీ పరీక్షలకు సంబంధించిన మెళకువలను బోధించారు. మరో రీసోర్స్ పర్సన్ నాగేశ్వర్‌రెడ్డి మాట్లాడారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్స్, పోటీ పరీక్షల విభాగ కన్వీనర్ డా.విజయలక్ష్మి, సభ్యులు కురుమూర్తి రమేశ్‌రెడ్డి, ఆంజనేయులు, ప్రవళిక, విద్యార్థినులు ఉన్నారు.

తొలి ముద్దెర కవితాసంపుటి ఆవిష్కరణ

పాలమూరు, ఏప్రిల్ 6: జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థిని వల్లెకి శిరీష రచించిన తొల్త ముద్దెర కవితాసంపుటిని శనివారం ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా ప్రముఖ కవి ఉదయమిత్ర హాజరై సంపుటిని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న వయస్సులో శిరీష కవితారచన చేయడం అభినందించదగ్గ విషయమన్నారు. అనంతరం ప్రిన్సిపాల్ డా.పద్మావతి మాట్లాడుతూ విద్యార్థులను కవిత్వంవైపు ప్రోత్సహిస్తున్న అధ్యాపకులను అభినందించారు. గౌరవ అతిథి, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ ఎంవీఎస్ కళాశాల నుంచి ఎంతో మంది కవులు ఉద్భవించారన్నారు. తొలి అడుగుతోనే శిరీష చక్కటి కవిత్వాన్ని ఆవిష్కరించారని చెప్పారు. విశిష్ట అతిథులు డా.వెంకటయ్య, డా.భీంపల్లిశ్రీకాంత్, యువ పురస్కార గ్రహీత తగుళ్ల గోపాల్, యువకవి లక్ష్మీనర్సింహ, బోల యాదయ్య మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యాపకులు డా.లక్ష్మయ్య, డా.నర్సింహులు, డా.స్వరూప పాల్గొన్నారు.

ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ జిల్లా కమిటీ ఎన్నిక

పాలమూరు,ఏప్రిల్ 6: మహబూబ్‌నగర్ పట్టణంలోని రెయిన్‌బో పాఠశాలలో శనివారం జిల్లా ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ సర్వసభ్యసమావేశం నిర్వహించారు. నూతన జిల్లా, పట్టణ కమిటీలను జిల్లా ఎన్నికల అధికారి అడ్వకేట్ లక్ష్మీకాంత్‌రావు సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పట్టణ అధ్యక్షుడిగా ప్రభాకర్, ఉపాధ్యక్షులుగా అనిరుధ్, ధ్రువ, మల్లికార్జున్, రవీందర్‌గౌడ్, రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అంజిరెడ్డి, వర్కింగ్ జనరల్ సెక్రెటరీగా రాఘవేంద్రగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ రాంచందర్‌జీ, కోశాధికారిగా రూపవతి, సంయుక్త కార్యదర్శులుగా అక్తర్‌బేగం, హరినాథ్‌గౌడ్, గౌరవ సలహాదారులుగా బెక్కం జనార్దన్, గౌరవ వైద్య సలహాదారులు, డా.మధుసూదన్‌రెడ్డి, సలహాదారుగా లక్ష్మీకాంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదే విధంగా పట్టణాధ్యక్షులుగా మాధవి, ఉపాధ్యక్షులుగా భానుప్రతాప్, అత్తహర్, రవికుమార్‌ను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులతో ఎన్నికల అధికారి ప్రమాణ స్వీకారం చేయించారు.

పనిచేస్తేనే ఉత్తమ ఫలితాలు

నర్వ, ఏప్రిల్ 6: అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు గ్రామాల్లో సమన్వయంతో పని చేస్తేనే ఉత్తమ ఫలితాలు వస్తాయని నారాయణపేట డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ శైలజ అన్నారు. శనివారం నర్వలోని రైతు వేదికలో నిర్వహించిన నీతి ఆయోగ్ కార్యక్రమంలో భాగంగా ఆశ వర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లకు సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకునేలా పని చేయాలని చెప్పారు.

ఆర్టీసీ స్థలం సర్వే

మూసాపేట(అడ్డాకుల), ఏప్రిల్ 6 : అడ్డాకుల బస్టాండ్ అవరణను శనివారం అధికారులు సర్వే నిర్వహించారు. గతంలో ఆర్టీసీకి గ్రామస్తులు 01-12 గుంటల భూమిని కేటాయించగా సగంలో బస్టాండ్ నిర్మించారు. ఆ స్థలం తమదే అని ఆర్టీసీ అధికారులు చేసిన వినతి మేరకు మండల సర్వేయర్ పార్వతమ్మ శనివారం డిపో మేనేజర్ వేణుగోపాల్, డిప్యూటీ ఈఈ పోచయ్యలింగం, ఈఈ ప్రసాద్, శేషాద్రి శేఖర్, కృష్ణ సర్వే నిర్వహించారు.

పీయూలో ఉగాది వేడుకలు

పాలమూరు, ఏప్రిల్ 6: పాలమూరు విశ్వవిద్యాలయంలో